సేంద్రియ సాగు వైపు అడుగువేయాలి

- తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- శంకర్‌పల్లిలో ప్రకృతి, సేంద్రియ రైతు సమ్మేళనం

కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల రూరల్, ఏప్రిల్ 4 : రైతులు సేంద్రియ (ప్రకృతి) వ్యవసాయాన్ని స్వీకరించే దిశగా ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లిలోని బద్దం సురేందర్‌రెడ్డి గార్డెన్‌లో ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రకృతి, సేంద్రియ రైతు సమ్మేళనం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన పూర్వీకులు భూమిని పరిరక్షిస్తూ, ప్రకృతికి అనుగుణంగా సాగు చేశారన్నారు. రసాయనిక ఎరువుల వాడకంతో మట్టిలో సూక్ష్మజీవుల సంఖ్య తగ్గిపోతున్నదని, ఇది భవిష్యత్ తరాలకు ముప్పుగా మారుతుందన్నారు. రసాయనాల సాగుతో పుట్టబోయే పిల్లలు కూడా ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. మనం స్వచ్ఛమైన ఆహారాన్ని అందించకపోతే, భావితరాలకు ముప్పు తప్పదన్నారు. ప్రకృతి వ్యవసాయ విధానాల్లో రసాయనాలకు చోటుండదని, తక్కువ పెట్టుబడిలో అధిక లాభం పొందవచ్చన్నారు. సేంద్రియ ఎరువులను స్వయంగా తయారు చేసుకోవాలని. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించే దిశగా పనిచేస్తున్నాయన్నారు. రైతులకు అవగాహన కార్యక్రమాలు, ఆర్థిక సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం రైతులు ఏర్పాటు చేసిన సేంద్రియ వ్యవసాయానికి సంబంధించిన స్టాల్స్‌ను గవర్నర్, ఎమ్మెల్యే తిలకించి వారికి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా సన్న బియ్యం పంపిణీ

కలెక్టర్ ప్రతీక్ జైన్

వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన కలెక్టర్ ప్రతీక్‌జైన్, అదనపు కలెక్టర్లు తదితరులు

వికారాబాద్, ఏప్రిల్ 4 : జిల్లాలో సన్న బియ్యం పంపిణీ పారదర్శకంగా చేపట్టాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. శుక్రవారం ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంపై పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి.. కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు సలహాలను అందజేశారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేయాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధికారులకు సూచించారు. సన్న బియ్యం రవాణకు సంబంధించి కావాల్సిన అద్దె వాహనాలను సిద్ధం చేసుకోవాలన్నారు. అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి సన్న బియ్యం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... పభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సన్నబియ్యం పంపిణీలో ఎలాంటి లోటుపాట్లకు తావివ్వకుండా పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. గోదాముల్లో బియ్యం కొరత లేకుండా ఎప్పటికప్పుడు నిల్వలను గమనిస్తూ, చౌక ధరల దుకాణాలకు సన్న బియ్యం సరఫరా అయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు లింగ్యానాయక్, సుధీర్, జిల్లా పౌరసరఫరాల అధికారి మోహన్ బాబు, జిల్లా మేనేజర్ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

వసతి గృహాల ఆకస్మిక తనిఖీ

తాండూరు, ఏప్రిల్ 4: మండల కేంద్రంలోని బీసీ, ఎస్సీ వసతి గృహాలను కలెక్టర్ ప్రతీక్ జైన్ శుక్రవారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ చేశారు. వసతి గృహాల్లోని పరిసరాలతో పాటు అక్కడి సమస్యలను నేరుగా విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందజేయాలని సిబ్బందికి సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వంట గదిని పరిశీలించారు. నాణ్యమైన సరుకులతోనే భోజనం అందించాలన్నారు. విద్యార్థుల ఆటల కోసం క్రీడా వస్తువులను అందజేస్తామన్నారు. విద్యార్థులు క్రమ శిక్షణతో చదువుకోవాలని సూచించారు. వసతి గృహం నిర్వహణలో ఎలాంటి లోపాలు ఉన్నా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ తనిఖీల్లో తహసీల్దార్ తారాసింగ్, ఎంపీడీవో విశ్వప్రసాద్, ఎంపీవో సుశీల్‌కుమార్, వసతి గృహ సంక్షేమ అధికారి శ్రీశైలం ఉన్నారు.

పేదల భూములు.. పెద్దలకు ధారాదత్తం

- ఫార్మాసిటీ బాధిత రైతులకు అండగా ఉంటాం
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

రంగారెడ్డి, ఏప్రిల్ 4 (నమస్తేతెలంగాణ) : ప్రభుత్వం పేద రైతుల భూములను లాక్కుని పెద్దలకు ధారాదత్తం చేస్తున్నదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ అన్నారు. రంగారెడ్డి జిల్లా యాచారం మండల పరిధిలోని మేడిపల్లిలో బలవంతంగా రైతుల నుంచి ఫార్మాసిటీ కోసం భూములను బలవంతంగా లాక్కోవటాన్ని సీపీఎం తీవ్రంగా ఖండిస్తున్నాదన్నారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఫార్మాసిటీని రద్దుచేసి ఆ భూములను తిరిగి రైతులకే అప్పగిస్తామని హామీ ఇచ్చిందన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చినా.. ఆ భూములను తిరిగి రైతులకు ఇవ్వకపోగా వారి నుంచి బలవంతంగా భూములు సేకరించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఫార్మాసిటీ పేరుతో సేకరించిన భూములను దేనికోసం ఉపయోగిస్తున్నదని, ప్రభుత్వం నేటికి స్పష్టత ఇవ్వలేదన్నారు. ఫార్మాసిటీలో భూములు కోల్పోయిన వారందరికీ వెంటనే తిరిగి భూములివ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఫార్మాసిటీకి భూములివ్వమని సుమారు 800మంది పట్టా భూముల రైతులు కోర్టును ఆశ్రయించారని తెలిపారు. కోర్టు రైతుల భూములను బలవంతంగా లాక్కోవద్దని, రైతుల పక్షాన కోర్టు స్టే ఇచ్చిందన్నారు. ఇప్పుడు ప్రభుత్వం ఆ భూములను లాక్కోవడానికి ప్రయత్నం చేస్తున్నదన్నారు. ఇప్పటికే వారి భూములు ఇవ్వడానికి ఇష్టం లేకపోయినప్పటికి ఆ భూముల నుంచి రైతుల పేర్లను తొలగించి నిషేధిత జాబితాలో చేర్చారని వెంటనే నిషేధిత జాబితా నుంచి రైతుల పేర్లను తొలగించి వారి భూములపై వారికే హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఫార్మాలో భూములు కోల్పోయిన రైతులకు సీపీఎంపార్టీ అండగా నిలవడంతో పాటు మరో రెండు రోజుల్లో రైతులు చేస్తున్న పోరాటానికి తమ పార్టీ మద్దతుగా ఆ ప్రాంతాల్లో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. పేద రైతుల భూములను లాక్కోవడానికి ప్రయత్నించే చర్యను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఫార్మా పేరుతో సేకరించిన 1400ఎకరాల భూమిలో ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం ఇచ్చిన అసైన్డ్ మెంట్ పట్టాలే అధికంగా ఉన్నాయన్నారు. జిల్లాలో ఎక్కడ ప్రభుత్వం భూములు సేకరించాలని ప్రయత్నించినా బాధిత రైతులకు సీపీఎం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. నేటి నుంచి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఫార్మా బాధిత గ్రామాల్లో పర్యటించి వారికి అండగా నిలబడుతామని ఆయన తెలిపారు.

అర్హతకు మించి వైద్యం చేయొద్దు

ఓ క్లినిక్ నిర్వాహకులతో మాట్లాడుతున్న జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి వెంకటేశ్వరరావు

షాద్‌నగర్‌టౌన్, ఏప్రిల్ 4: ఆర్ఎంపీలు, పీఎంపీలు అర్హతకు మించిన వైద్యం చేయొద్దని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి వెంకటేశ్వరరావు హెచ్చరించారు. షాద్‌నగర్ పట్టణంలోని పలు ఆర్ఎంపీ, పీఎంపీ క్లినిక్‌లను శుక్రవారం తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా రిజిస్ట్రేషన్ లేని క్లినిక్‌తో పాటు క్వాలిఫైడ్ డాక్టర్లు లేని మరో మూడు క్లినిక్‌లను సీజ్ చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. వైద్యం కోసం వచ్చే ప్రజలకు ఆర్ఎంపీలు, పీఎంపీలు తమ అర్హతకు మించిన వైద్యం అందిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో సోమవారం నుంచి అనుమతులు లేకుండా వైద్యం అందించే క్లినిక్‌లను తనిఖీ చేయనున్నట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో క్లినిక్‌ల్లో ఎలాంటి వైద్యం అందిస్తున్నారు, ఏయే మందులు ఇస్తున్నారో వాటిని క్షుణ్ణంగా పరిశీలిస్తామన్నారు. ఏదైనా క్లినిక్‌లో వైద్యం వికటించి వ్యక్తి మృతి చెందాడనే ఫిర్యాదు వస్తే వెంటనే ఆ క్లినిక్‌పై చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. ఆర్ఎంపీలు, పీఎంపీలు ఇచ్చే అధికమోతాదు మెడిసిన్‌తో ప్రమాదం జరిగే అవకాశం ఉందని, ప్రజలు వీలైనంత వరకు క్వాలిఫైడ్ డాక్టర్లు వద్దనే వైద్యం చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపవైద్యాధికారి డాక్టర్ విజయలక్ష్మి, వైద్యాధికారులు, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నలుగురు..!!

సిటీబ్యూరో, ఏప్రిల్ 4 (నమస్తే తెలంగాణ): జీహెచ్ఎంసీ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో కీలకమైన నామినేషన్ల ఘట్టం ముగిసింది. బరిలో నిలిచే అభ్యర్థులెవరో తేలిపోయింది. గత నెల 28వ తేదీన నోటిఫికేషన్ వెలువడగా...ఇప్పటికే ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ వేయగా..తాజాగా నామినేషన్ చివరి రోజు శుక్రవారం బీజేపీ, ఎంఐఎం పార్టీ తరపున అభ్యర్థులు ఎన్నికల అధికారి అనురాగ్ జయంతిని కలిసి నామినేషన్ దాఖలు చేశారు. ఎంఐఎం పార్టీ నుంచి మిర్జా రియాజ్ ఉల్ హసన్ ఎఫెండి, బీజేపీ నుంచి డాక్టన్ ఎన్ గౌతంరావు నామినేషన్ వేశారు. కాగా ఈ నెల 9వ తేదీన నామినేషన్ ఉపసంహరణ, 23న పోలింగ్, 25న కౌంటింగ్ ప్రక్రియ జరగనుంది. హైదరాబాద్ స్థానిక సంస్థల స్థానం పరిధిలో 81 మంది కార్పొరేటర్లు ఉండగా..29 మంది ఎక్స్ ఆఫిషియో సభ్యులు ఉన్నారు. బీఆర్ఎస్ పార్టీకి 15 మంది కార్పొరేటర్లు, 11 మంది ఎక్స్‌ఆఫిషియో సభ్యులు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీకి మొత్తం 14 మంది సభ్యులు ఉండగా...80శాతంపైగా బీఆర్ఎస్ పార్టీలో గెలిచి పార్టీ మారినవారే ఉన్నారు. వీరిలో ఏడుగురు కార్పొరేటర్లు, ఎక్స్‌ఆఫిషియో సభ్యుల ఉన్నారు. ఎక్స్ ఆఫిషియో సభ్యుల్లో ఇద్దరు ఎమ్మెల్యేలు, నలుగురు ఎమ్మెల్సీలు, ఒక ఎంపీ ఉన్నారు. ఎంఐఎం పార్టీకి 40 మంది కార్పొరేటరుల ఏడుగురు ఎమ్మెల్యేలు, ఒక ఎమ్మెల్సీ, ఒక ఎంపీతో కలుపుకుని మొత్తం 48 మంది సభ్యులకు ఓటు హక్కు ఉంది. ఏ పార్టీ మద్దతు చేయకపోయినా గెలిచే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి..కానీ అధికార పార్టీ ఎంఐఎం అభ్యర్థికి సపోర్టు చేసే అవకాశాలు ఉన్నాయి. ఎందుకంటే ఎంఐఎం మిత్రపక్ష పార్టీ అని సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. కాగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికకు దూరంగా ఉండడం, ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీలు రెండు ఒక్కటేనని మరోమారు తేలిపోయింది.

అజీజ్‌నగర్ రెవెన్యూలో డ్రగ్ లభ్యం

ఓ వ్యక్తి నుంచి 17 గ్రాములు స్వాధీనం

మొయినాబాద్, ఏప్రిల్ 4 : హైదరాబాద్ నగర శివారులోని ఓ గ్రామ రెవెన్యూలో డ్రగ్ లభ్యం కావడంతో స్థానికంగా కలకలం రేపింది. డ్రగ్ విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. ఈ ఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అజీజ్‌నగర్ గ్రామ రెవెన్యూలో చోటుచేసుకున్న విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాలు.. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడకు చెందిన కందుల శ్రీకాంత్ బెంగుళూరు నుంచి తరచూ తీసుకొచ్చి హైదరాబాద్‌లో విక్రయిస్తుంటాడు. అదే క్రమంలో బుధవారం మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అజీజ్‌నగర్ గ్రామ రెవెన్యూలో ఉన్న చిత్ర మందిర్ వద్ద డ్రగ్ విక్రయిస్తుండగా ఎస్‌వోటీ పోలీసులకు అందిన సమాచారం మేరకు అక్కడికి చేరుకుని నిందితుడిని అదుపులోనికి తీసుకున్నారు. నిందితుడిని పరిశీలించగా 17 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్ లభ్యం అయింది. పోలీసులు స్వాధీనం చేసుకున్న డ్రగ్ విలువ సుమారుగా రూ. 2.10లక్షలు వరకు ఉంటుందని, నిందితుడిని అరెస్టు చేసి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని పోలీసులు తెలిపారు.

రసాయన విత్తనాలతో ఆరోగ్యానికి చేటు

- విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకేట అన్వేశ్‌రెడ్డి
- అన్మాస్‌పల్లిలోని ఎర్త్ సెంటర్‌లో తెలంగాణ విత్తనాల పండుగ ప్రారంభం
- పాల్గొన్న ప్రొఫెసర్ పురుషోత్తంరెడ్డి, పద్మశ్రీ రైమాతిగౌర్య, వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతు సంఘాల నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకేట అన్వేశ్‌రెడ్డి

కడ్తాల్, ఏప్రిల్ 4 : కంపెనీలు తయారు చేస్తున్న రసాయన విత్తనాలతో ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని, గ్రామాల్లో సంప్రదాయ విత్తనాలపై రైతులకు అవగాహన కల్పిస్తామని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకేట అన్వేశ్‌రెడ్డి అన్నారు. కడ్తాల్ మండల పరిధిలోని అన్మాస్‌పల్లి సమీపంలో ఉన్న ఎర్త్ సెంటర్‌లో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవెల్యూషన్–భారత్ బీజ్ స్వరాజ్ మంచ్ సంయుక్త ఆధ్వర్యంలో... మూడు రోజులపాటు నిర్వహించనున్న తొలి తెలంగాణ వార్షిక విత్తనాల పండుగ శుక్రవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అన్వేశ్‌రెడ్డి, ప్రముఖ పర్యావరణవేత్త ప్రొఫెసర్ పురుషోత్తంరెడ్డి, ఎన్ఐఆర్డీ మాజీ డైరెక్టర్ రాంపుల్లారెడ్డి, భారత్ బీజ్ స్వరాజ్ మంచ్ చైర్మన్ జాకబ్ నెల్లితనమ్, ఒరిస్సా రాష్ట్రానికి చెందిన సీడ్ కన్జర్వేటర్ పద్మశ్రీ రైమాతీ గివురియా, హార్టికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ రాజిరెడ్డి, పబ్లిక్ పాలసీ నిపుణులు దొంతి నర్సింహారెడ్డి, ఆర్టీఐ మాజీ కమిషనర్ దిలీప్‌రెడ్డి పాల్గొన్నారు. సీజీఆర్ వ్యవస్థాపకులు లీలమ్మ, లక్ష్మారెడ్డితో కలిసి ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అన్వేశ్‌రెడ్డి మాట్లాడుతూ.. రసాయనలతో తయారు చేసిన విత్తనాల సాగుతో అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. రసాయనాలతో పండించిన ఆహారాన్ని తీసుకోవడంతో అనేక ఆరోగ్య సమస్యలు తల్లెతుతున్నాయని పేర్కొన్నారు. అధిక దిగుబడి వస్తుందని రసాయనాలన వాడుతున్నారని దీంతో భూసారం గణనీయంగా తగ్గిపోతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సంప్రదాయ విత్తనాలపై అవగాహన కల్పిస్తామని చెప్పారు.

హరిత విప్లవమే శ్రీరామ రక్ష

అనంతరం ప్రముఖ పర్యావరణవేత్త ప్రొఫెసర్ పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ.. స్థానిక విత్తనమే కేంద్రంగా, రైతే లక్ష్యంగా వ్యవసాయంలో వచ్చే మార్పులతోనే నిజమైన హరిత విప్లవం సాధ్యమని తెలిపారు. హరిత విప్లవమే ప్రతి ఒక్కరికి శ్రీరామ రక్ష అని పేర్కొన్నారు. వ్యవసాయంతోపాటు పర్యావరణ పరిరక్షణ కోసం సీజీఆర్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని తెలిపారు. పద్మశ్రీ రైమాతీ గివురియా మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతాల్లో ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడాటానికి రాష్ట్రంలో ఆరోగ్యానికి మేలు చేసే విత్తనాలను తయారు చేస్తున్నట్లు తెలిపారు. సీజీఆర్ వ్యవస్థాపకులు లీలమ్మ, లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ఆరోగ్యానికి ఆహార భద్రతే లక్ష్యంగా విత్తనాల పండుగను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మూడు రోజులపాటు నిర్వహించే కార్యక్రమంలో దేశీ విత్తనాల ప్రదర్శన, ఉచిత పంపిణీతోపాటు విక్రయాలు జరుగుతాయని పేర్కొన్నారు.

విత్తనాల స్టాల్స్ వద్ద సందడి

అన్మాస్‌పల్లిలోని ఎర్త్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ విత్తనాల కార్యక్రమంతో పండుగ వాతావరణం నెలకొంది. తెలుగు రాష్ట్రాలతోపాటు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కేరళ, కర్ణాటక, కేరళ, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల నుంచి పర్యావరణవేత్తలు, విత్తన నిపుణులు పాల్గొన్నారు. ఎర్త్ సెంటర్ ఆవరణలో ఏర్పాటు చేసిన 52 స్టాల్స్ వద్ద సందడి కనిపించింది. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి తీసుకొచ్చిన విత్తనాలను, పండించిన పంటలను చూసేందుకు రైతులు ఆసక్తిగా చూశారు. కార్యక్రమంలో ఎఫ్‌టీపీ ఏడీఏ ఆదిలక్ష్మి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటేశ్, మాజీ సర్పంచ్‌లు శంకర్, కిస్ట్యనాయక్, మాజీ ఉప సర్పంచ్‌లు జంగారెడ్డి, అనిల్‌యాదవ్, నాయకులు పద్మారెడ్డి, సుధీర్‌రెడ్డి, పర్వతాలు, సీజీఆర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

గంజాయి మత్తు.. యువత చిత్తు

- శివారు ప్రాంతాల్లో జోరుగా విక్రయాలు
- యథేచ్ఛగా లభిస్తున్న నిషేధిత మత్తు పదార్థాలు
- పెరుగుతున్న నేరాలు

పోలీసులకు పట్టుబడిన గంజాయి

రంగారెడ్డి, ఏప్రిల్ 4 (నమస్తేతెలంగాణ) : రంగారెడ్డి జిల్లాలో గంజాయి విక్రయాలు ఆందోళన కలిగిస్తున్నాయి. యువతే టార్గెట్‌గా నిషేధిత మత్తు పదార్థాల అమ్మకాలు సాగుతున్నాయి. జిల్లాలోని శివారు ప్రాంతాలు వీటికి అడ్డాగా మారాయి. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు యథేచ్ఛగా దొరుకుతున్నాయి. పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నా నియంత్రించలేకపోతున్నారు. దీంతో యువకుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. గ్రామాల్లో వైన్‌షాపులు, చాయ్ హోటళ్లలో ఎక్కువగా విక్రయిస్తున్నారు. మహేశ్వరం, ఎల్‌బీనగర్ డివిజన్ల పరిధిలో ఎస్‌వోటీ ఆధ్వర్యంలో విస్తృత దాడులు జరుగుతున్నా వీటి అమ్మకాలు ఆగడం లేదు. పోలీసులు జరుపుతున్న దాడుల్లో ప్రతిరోజు ఎక్కడో ఒకచోట గంజాయి వ్యాపారులు పట్టుబడుతూనే ఉన్నారు. హైదరాబాద్ –నాగార్జునసాగర్ రహదారిలోని బీఎన్‌రెడ్డి నగర్ నుంచి ఇబ్రహీంపట్నం వరకు, హైదరాబాద్ నుంచి చేవెళ్ల వరకు ఎక్కువ సంఖ్యలో ఇంజినీరింగ్ కళాశాలలు ఉన్నాయి. కళాశాలల విద్యార్థుల కోసం హాస్టళ్లు ఏర్పాటు చేశారు. వీటిని అడ్డాగా చేసుకొని కొందరు యథేచ్ఛగా విక్రయాలు సాగిస్తున్నారు. ఇప్పటికే రంగారెడ్డిజిల్లా పరిధిలోని అబ్దుల్లాపూర్‌మెట్, హయత్‌నగర్, వనస్థలిపురం, ఇబ్రహీంపట్నం, తుక్కుగూడ, రాజేంద్రనగర్ తదితర పోలీసుస్టేషన్లల్లో పెద్ద ఎత్తున గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

గంజాయి విక్రయానికి అడ్డాగా మారిన ఓఆర్ఆర్

గంజాయి అక్రమ వ్యాపారానికి.... వ్యాపారస్తులు ఓఆర్ఆర్‌ను అడ్డాగా మార్చుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల నుంచి గంజాయిని కార్లు, ఇతరత్రా వాహనాల్లో తీసుకొచ్చి ఓఆర్ఆర్ మీదుగా వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇటీవల ఓఆర్ఆర్‌పై పది నుంచి పదిహేను వాహనాలను తరలిస్తున్న గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. ఈ గంజాయి వ్యాపారులకు ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులను టార్గెట్‌గా పెట్టుకుని ఈ వ్యాపారాన్ని యథేచ్ఛగా సాగిస్తున్నారు.

గంజాయి మత్తులో నేరాలు..

ఇటీవల కందుకూరు, ఇబ్రహీంపట్నం, అబ్దుల్లాపూర్‌మెట్ మండలాల్లో జరిగిన పలు దొంగతనాల్లో కూడా ఇంజనీరింగ్ విద్యార్థులతో పాటు బెట్టింగ్‌లకు పాల్పడినవారు పట్టుబడటం విశేషం. బెట్టింగ్‌లో డబ్బులు పోగొట్టుకుని అప్పులు తీర్చేందుకు విద్యార్థులు గంజాయి మత్తులో పలు దొంగతనాలకు పాల్పడ్డారు. ఇటీవల సాగర్‌రహదారి నుంచి పెద్దఅంబర్‌పేట్‌కు వెళ్లిన దారిలో జరిగిన పలు దారి దోపిడీలను పోలీసులు గంజాయి మత్తులోనే జరిగినవిగా పోలీసులు గుర్తించారు. తాజాగా... నగరశివారులోని మందమల్లమ్మ ఫంక్షన్ హాల్ నుంచి జర్మనీ యువతిని తీసుకెళ్లి అత్యాచార యత్నానికి పాల్పడిన నిందితుల్లో కూడా గంజాయి బ్యాచ్ ఉన్నట్లు తెలిసింది. గంజాయికి అలవాటు పడ్డ అనేకమంది వారి భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారు.

యువత మత్తుకు దూరంగా ఉండాలి

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి. శివారు ప్రాంతాల్లో యువత, విద్యార్థులు మత్తుకు బానిసై అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి. ఎక్కడైనా గంజాయి సరఫరా జరిగినట్లు తెలిస్తే తమకు సమాచారమివ్వండి.

- కేపీవీ రాజు, ఏసీపీ ఇబ్రహీంపట్నం

అదుపు తప్పుతున్న యువత

గంజాయి మత్తులో యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. మత్తులో ఏం చేస్తున్నారో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. గంజాయి సేవించడంతో మత్తు దిగని పరిస్థితి. గంజాయి అక్రమ రవాణాను అరికట్టి...మత్తుకు బానిసైన అవుతున్న యువతపై చర్యలు తీసుకోవాలి.

- అబ్బయ్య, సైకాలజిస్టు

రెచ్చిపోతున్న గంజాయి బ్యాచ్‌లు..

గతంలో పట్టణ ప్రాంతాలకే పరిమితమైన గంజాయి తదితర మత్తు పదార్థాలు గ్రామీణ ప్రాంతాలకు పాకింది. గ్రామాల్లో యువకులు గంజాయి మత్తుకు చిత్తవుతున్నారు. గంజాయి మత్తులో ఏం చేస్తున్నారో తెలియని అయోమయ పరిస్థితిలో ఉన్నారు. ఇటీవల మారుమూల దండమైలారంలో కూడా గంజాయి మత్తులో యువకులు ఘర్షణలకు పాల్పడ్డారు. ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని మంగల్‌పల్లి ఎక్స్‌రోడ్డు వద్ద గంజాయి మత్తుకు బానిసైన యువకుడు ఏకంగా ఇంజినీరింగ్ విద్యార్థినిపైనే లైంగికదాడికి పాల్పడిన ఘటన తీవ్ర కలకలం రేపింది. కళాశాల హాస్టల్‌లో ఉంటున్న ఇంజినీరింగ్ విద్యార్థినిపై హాస్టల్ భవన యాజమాని కారు డ్రైవర్ లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనతో అలర్ట్ అయిన పోలీసులు ఏకంగా ఆ యువకుడిని కటకటాలకు పంపించి.. హాస్టల్ భవనాన్ని సీజ్ చేశారు. ఇటీవల తుర్కయాంజాల్ మున్సిపాలిటీలో ఓ యువకుడు గంజాయికి అలవాటుపడి చెడు దారిలో వెళ్తుండడంతో మందలించిన తండ్రిని ఏకంగా ఆ యువకుడు హత్య చేశాడు.

పాత వాటికే కొత్త పూతలు

- హెచ్ఆర్‌డీసీఎల్ ప్రాజెక్టులన్నీ బీఆర్ఎస్ హయాంలోనివే..
- ఐదు ప్యాకేజీలుగా లింకు రోడ్లు నిర్మించేందుకు గతంలోనే ఉత్తర్వులు
- తాజాగా మూడు ప్యాకేజీలుగా రూ.1500 కోట్లకు టెండర్లు పిలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం

సిటీబ్యూరో, ఏప్రిల్ 4(నమస్తే తెలంగాణ): పాత దానికి కొత్త పూతలు వేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరితేరింది. ఇప్పటి వరకు చేపట్టిన ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల విషయంలో ఇదే తీరుగా వ్యవహరిస్తున్నది. తాజాగా హైదరాబాద్ నగరం నుంచి శివారు ప్రాంతాలకు మెరుగైన రవాణా సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశంతో బీఆర్ఎస్ చేసిన లింకు రోడ్ల అనుసంధానం ప్రాజెక్టును మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం తెరమీదకు తీసుకువచ్చిం